జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 28 జనవరి 2025



## టీచర్ల విరాళాలతో విద్యార్థులకు అల్పాహారం



# ఖాతాల్లో రైతుభరోసా

- రైతుభరోసా డబ్బుల జమ కొనసాగుతోందన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తొలివిడతలో మండలానికో గ్రామంలో సొమ్ము విడుదల చేశామని వెల్లడించిన మంత్రి
- రాష్ట్రంలో 4,41,911 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 593 కోట్ల రూపాయలు జమ
- అర్హులైన ప్రతిరైతుకూ రైతుభరోసా జమచేస్తాం
- వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుంది



అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులను జమ చేసే ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలివిడతలో భాగంగా మండలానికొక గ్రామంలో రైతుభరోసా సొమ్మును విడుదల చేసినట్లుగా వివరించారు. రాష్ట్రంలో 4,41,911 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో నేడు 593 కోట్ల రూపాయలు జమ అయ్యాయని తుమ్మల వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జనవరి 26న రైతుభరోసా పథకం ప్రారంభమైందని తెలిపారు. సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 6000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామన్నారు.

## నిత్యవసర సరుకులు అందించిన స్ఫూర్తి ఫౌండేషన్

మండల పరిధిలోని పేరువంచ గ్రామంలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన మామిడి సతీష్ అనారోగ్యంతో ఇంటికి పరిమితం కావడంతో తమ ముగ్గురు చిన్న పిల్లలు భారం భార్య పావని పై పడింది. అతి పేదరికంతో ఉండటానికీ ఇల్లు కూడా సరిగ్గా లేక శిథిలమైన ఇంటికి పట్టాలతో చుట్టూ కట్టుకొని చలితో,కోతులతో ఇబ్బంది పడుతున్నారు.



### నేడు ఖమ్మంలో జరిగే పిడిఎస్ యూల

## విలీన సభను జయప్రదం చేయండి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొనిమాట్లాడుతూలి గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా



# ఖాతాల్లో రైతుభరోసా

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా నిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు. మార్చి 31లోపు లబ్ధిదారులందరికీ నిధుల జమ పూర్తిచేస్తామని తెలిపారు.

### రైతు భరోసా నిధులు ఏ జిల్లాకు ఎంత విడుదలయ్యాయంటే :

ఆదిలాబాద్ జిల్లాలో 17 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 6,411 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.14.49 కోట్లు జమ అయ్యాయి.

భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 23 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

హన్మకొండ జిల్లాలో 12 మండలాల్లో 12 గ్రామాలకు చెందిన 12,545 రైతులకు రూ. 14.30 కోట్లు జమ అయ్యాయి.

జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో 20 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

జనగామ జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 12,320 రైతులకు రూ. 15.91 కోట్లు జమ అయ్యాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 7,073 రైతులకు రూ.8.67 కోట్లు జమ అయ్యాయి.

జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 7,829 రైతులకు రూ. 12.47 కోట్లు జమ అయ్యాయి.

కామారెడ్డి జిల్లాలో 22 మండలాలోని 24 గ్రామాలకు చెందిన 9,062 రైతులకు రూ.8.35 కోట్లు జమ అయ్యాయి.

కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 14,226 రైతులకు రూ.15.96 కోట్లు జమ అయ్యాయి.



ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు రూ.28.42 కోట్లు జమ అయ్యాయి.

కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 4,344 రైతులకు రూ.8.62 కోట్లు జమ అయ్యాయి.

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 14,611 రైతులకు రూ.18.14 కోట్లు జమ అయ్యాయి.

మహబూబ్ నగర్ జిల్లాలో 16 మండలాల్లోని 16 గ్రామాలకు చెందిన 14,575 రైతులకు రూ. 17.27 కోట్లు జమ అయ్యాయి.

### జిల్లాల వారిగా విడుదలైన రైతుభరోసా నిధులు :

మంచిర్యాల జిల్లాలో 16 మండలాల్లోని 17 గ్రామాలకు చెందిన 7,143 రైతులకు రూ.8.72 కోట్లు జమ అయ్యాయి.

మెదక్ జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 14,833 రైతులకు రూ. 14.06 కోట్లు జమ అయ్యాయి.

మేడ్చల్ జిల్లాలో 5 మండలాల్లోని 5 గ్రామాలకు చెందిన 2,706 రైతులకు రూ.3.14 కోట్లు జమ అయ్యాయి.

ములుగు జిల్లాలో 9 మండలాల్లోని 9 గ్రామాలకు చెందిన 6,678 రైతులకు రూ.8.26 కోట్లు జమ అయ్యాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన 16,806 రైతులకు రూ. 23.05 కోట్లు జమ అయ్యాయి.

నల్గొండ జిల్లాలో 31 మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు రూ.46.93 కోట్లు జమ అయ్యాయి.

నారాయణపేట జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 9,348 రైతులకు రూ. 13.87 కోట్లు అయ్యాయి.

నిర్మల్ జిల్లాలో 18 మండలాల్లో 18 గ్రామాలకు చెందిన 7,912 రైతులకు రూ. 10.56 కోట్లు జమ అయ్యాయి.

నిజామాబాద్ జిల్లాలో 31 మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు రూ.46.93 కోట్లు జమ అయ్యాయి.

పెద్దపల్లి జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 9,885 రైతులకు రూ. 10.14 కోట్లు జమ అయ్యాయి.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 9,724 రైతులకు రూ. 12.26 కోట్లు జమ అయ్యాయి.

రంగారెడ్డి జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 15,597 రైతులకు రూ.20.32 కోట్లు జమ అయ్యాయి.

సంగారెడ్డి జిల్లాలో 25 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 19,933 రైతులకు రూ. 24.15 కోట్లు జమ చేశారు.

సిద్దిపేట జిల్లాలో 26 మండలాల్లోని 26 గ్రామాలకు చెందిన 31,170 రైతులకు రూ. 36.76 కోట్లు జమ అయ్యాయి.

సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లోని 23 గ్రామాలకు చెందిన 29,352 రైతులకు రూ. 37.84 కోట్లు జమ అయ్యాయి.

వికారాబాద్ జిల్లాలో 20 మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన 8,609 రైతులకు రూ.11.18 కోట్లు జమ అయ్యాయి.

వనపర్తి జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 9,441 రైతులకు రూ.12.25 కోట్లు జమ అయ్యాయి.

వరంగల్ జిల్లాలో 11 మండలాల్లోని 11 గ్రామాలకు చెందిన 11,386 రైతులకు రూ. 12.86 కోట్లు జమ అయ్యాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లోని 17 గ్రామాలకు చెందిన 17,576 రైతులకు 26.95 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## భూ కబ్జాదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి


### ఏకశిలా నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

**హైదరాబాద్ :** నకిలీ పత్రాలు సృష్టించి తమ స్థలాలను అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఏకశిలా నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు జుబేర్ అక్రమ్, రామ్ రెడ్డి, చెరుకు శివారెడ్డి, ముత్తారెడ్డి లు మాట్లాడారు. మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన సర్వే నెంబర్లు 739 నుంచి 749 లో గల స్థలాలను 1985 సంవత్సరంలో వెంచర్ చేయగా వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహించిన తాము కొనుగోలు చేసినట్లు చెప్పారు. సదరు భూమిపై కన్నేసిన కబ్జాదారులు నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి స్థానిక అధికారులను ప్రలోభాలకు గురిచేసి తమ భూములను వ్యవసాయ భూములుగా చూపుతూ స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని చెప్పారు. దీంతో తాము రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తమకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. న్యాయస్థానం ఆదేశాలను సైతం బే ఖాతరు చేస్తూ తమ స్థలాల్లోకి తమను వెళ్లకుండా గుండాలచే అడ్డుకుంటున్నారని వాపోయారు. కష్టార్జితంతో కొనుగోలు చేసిన స్థలంలో ఇళ్లను నిర్మించుకుంటే భారీ జెసిబి లతో నిలవటం చేశారని విలపించారు

## జనవరి 30న గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు

**హైదరాబాద్ :** జనవరి 30వ తేదీన గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం క్యాలెండర్ ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా కేటీఆర్ పలు కీలక కామెంట్స్ చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం సమయంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం కీలకపాత్ర పోషించిందని, నాడు వారి పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి అన్నారు. అలాగే సమాజానికి మంచి చేయడంలో విద్యార్థి విభాగం ఎప్పుడూ ముందుండాలని, ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చామని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం ప్రగతిపథంలో నడిచిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంతా తిరోగతి వైపు పయనిస్తుందన్నారు. 5 మెడికల్ కాలేజీలు ఉంటే, తమ హయాంలో 33 కాలేజీలు చేశామన్నారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మనం చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ చేసినట్లుగా ప్రచారం చేసుకుంటోందని, 100 రోజుల్లో 6 గ్యారంటీలు అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు. రేషన్ కార్డులు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయమా అంటూ ప్రశ్నించిన కేటీఆర్, గతంలో మీసేవ ద్వార దరఖాస్తు చేసుకున్న అందరికీ నూతన రేషన్ కార్డులు అందించమన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ఎగ్జామ్స్ ప్రకటన



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాలు ప్రకారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 1st year ఎథిక్స్ ఎగ్జామ్స్ ఫెయిల్ అయినవారికి ఇంటర్ బోర్డ్ 29/01/2025 నా ఎథిక్స్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నారు. 30/01/2025 ఎన్విరాన్మెంట్ ఎగ్జామ్, 31/01/2025 English-1st ఇయర్ ప్రాక్టికల్స్. 01/02/2025 English 2nd ఇయర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఉన్నాయి. ఇంటర్మీడియట్ ప్రథమ/ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు ఉదయం 9:00 నుండి 1:00 వరకు ఎగ్జామ్స్ నిర్వహించబడును. ప్రిన్సిపల్ బి.జైదాస్ విద్యార్థినీ విద్యార్థులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు.

# బీసీ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన



**– కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మంగళవారం హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ డీఎస్ఎస్ భవన్ లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్, కురుమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు దేవర వెంకన్న లు పూల బొకే అందించి శాలువాతో సత్కరించారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన కులఘనన సర్వే ఖమ్మం లో జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. బీసీ లు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల స్పందించి పరిష్కరించాలన్నారు. అనంతరం బాణాల లక్ష్మణ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గడిచిన సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల ఫోటోలతో ముద్రించిన క్యాలెండర్ ను నిశితంగా వీక్షించిన శ్రీకాంత్ గౌడ్ లితుమ్మల మీ జిల్లా వాసి కావడం మీ అదృష్టమని ప్రజోపయోగకరమైన పనులు ఏ విధంగా చేయాలో వారిని చూసి నేర్చుకోవాలని అన్నారు.

# నేడు ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యూ ల విలీన సభను జయప్రదం చేయండి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

–ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొనిమాట్లాడుతూలి గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం,అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బిజెపి పరిపాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలకు పాల్పడి నిరుద్యోగుల గొంతు కోస్తుందన్నారు. ఇటీవలే బీహార్ లో పేపర్ లీకేజీ అయ్యి లక్షలాదిమంది విద్యార్థులు రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేశారన్నారు. విద్యార్థులకు బోధించే సిలబస్ లో మూఢనమ్మకాలను ప్రేరేపించే బాణామతి, చేతబడి, జ్యోతిష్యం లాంటి అంశాలను చొప్పిస్తుందన్నారు. మతోన్మాద ఫాసిస్టు రాజ్యాన్ని నిర్మించేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని విద్యార్థులుగా దీనిని తిప్పి కొట్టాల్సిన తక్షణ కర్తవ్యం నేడు ఉందన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ చిన్న చిన్న సమస్యలను కూడా విద్యా కమిషన్ను ముడి పెట్టడం వల్ల కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. వేలాది పాఠశాలలను మూసి వేయడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగం రోజురోజుకు తీవ్రమైన సమస్యలతోని సుడిగుండంలోకి వెళుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పిడిఎస్యు బలమైన పోరాటాల నిర్మిస్తుందన్నారు. రెండు విప్లవ సంఘాల ఐక్యత దానికి తోడ్పాటున అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు చందు సాగర్ భాను రవికుమార్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు అందించిన స్ఫూర్తి ఫౌండేషన్

**కల్లూరు జనవరి 27(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని పేరువంచ గ్రామంలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన మామిడి సతీష్ అనారోగ్యంతో ఇంటికి పరిమితం కావడంతో తమ ముగ్గురు చిన్న పిల్లలు భారం భార్య పావని పై పడింది.అతి పేదరికంతో ఉండటానికీ ఇల్లు కూడా సరిగ్గా లేక శిథిలమైన ఇంటికి పట్టాలతో చుట్టూ కట్టుకొని చలితో,కోతులతో ఇబ్బంది పడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో స్ఫూర్తి ఫౌండేషన్ వారు రగ్గులు పంపిణీ చేస్తున్న సమయంలో వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి రామారావు ఫౌండేషన్ దాతల దృష్టికి తీసుకెళ్ళారు.వారు వెంటనే స్పందించి నెలవారీ సరుకులను అంద%శీ%చటం జరిగింది.ఈ సహాయం చేసిన ఫౌండేషన్ దాతలకు మామిడి పావని కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు,స్థానిక నివాసి. కువ్వారపు శ్రీనివాసరావు, వాలంటీర్లు ఉబ్బన బాబూరావు, జల్ది రామక్రిష్ణ,మేక రాజేష్ పాల్గొన్నారు.




# పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ని తనిఖీ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్






**పెనుబల్లి, జనవరి 27, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ని సోమవారం పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కమిటీ తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో ఇన్ పెషేంట్ మరియు ఔట్ పెషేంట్ లను ఎమ్మెల్యే కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ల్లో అందుతున్న నాణ్యమైన, ఆరోగ్యమైన వైద్యం మరియు ఆరోగ్య శ్రీ పథకం గురించి ప్రజలకు తెలియజేసారు. డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే ప్రతి వ్యక్తి ప్రాణాన్ని డాక్టర్లు కాపాడాలని, ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యులు మరియు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలి అని సూచించారు.

# టీచర్ల విరాళాలతో విద్యార్థులకు అల్పాహారం...



**పెనుబల్లి, జనవరి 27, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండలం వంగా ముత్యాల బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పెనుబల్లి మండలం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి అయిన ఎస్ సత్యనారాయణ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల విరాళాలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అల్పాహారం ఈనెల 27 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ముగిసే వరకు నిర్వహించబడునని, 2024 - 2025 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సాయంత్రం నాలుగు గంటలకు ప్రతిరోజు అల్పాహారం అందించబడునని ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు వివి రామారావు, ఎస్.కె షకీలా, వాసం వెంకటేశ్వరావు, కే మాధవి, సిహెచ్ భాస్కరరావు, ముత్తయ్య, కృష్ణప్రియ, సోమ్లా నాయక్, బత్తుల సత్యనారాయణ, వనమా నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, ఏ సైదారావు, వి కృష్ణా నాయక్, జి వీరస్వామి, వంగా రామారావు, టి వందనం, పద్మలత, లావణ్య, రాణి, ఎస్.కె జాన్ బి, మునీరున్నీసా బేగం, మనీ రామ్, బి రామారావు, పి శ్రీనివాసరావు, కె ఎస్ ఎస్ రాజు, బండి రాము తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దాత మహేష్ దశ దిన వేడుకలు



**-అవయవ దాత మహేష్ మరో ముగ్గురు జీవితాల్లో చిరంజీవిగా బ్రతికే ఉన్నాడు**
**-జీవన్ దాన్ అవయవ దాన కేంద్రం సర్టిఫికెట్ ను అందించిన సందీప్ఏ జి యం**



**పాలేరు జనవరి27 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం చేగోమ్మ గ్రామంలో చిరంజీవి బుర్ర మహేష్ దశ దిన కర్మ వేడుకను గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, మహేష్ చిన్ననాటి స్నేహితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా,, సందీప్ కాంటినెంటల్ హాస్పిటల్ ఏ జి యం ట్రాన్సపరెంట్ సర్వీసెస్ వారు హైదరాబాద్ నుండి విచ్చేసి జీవన్ దాన్ అవయవకేంద్రమువారి సర్టిఫికెట్‌లిను మహేష్ తల్లితండ్రులు అయిన బుర్ర వీరబాబు, జానకమ్మ లకు అందచేశారు. అలాగే వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మృత్యుంజయుడు, అవయవదాత చిరంజీవి అదేవిధంగా తాను చనిపోతూ మరో ముగ్గురు జీవితాల్లో వెలుగు నింపిన చిరంజీవి మహేష్ భౌతికంగా మన మధ్యలో లేకపోయినా మరో ముగ్గురు జీవితాల్లో బ్రతికే ఉన్నాడని అయన అన్నారు. అదేవిధంగా సంతోష్ తల్లిదండ్రులు అయిన వీరబాబు, జానకమ్మ వారు పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా తమ కొడుకు మహేష్ అవయవాల్ని దానం చేసి మరో ముగ్గురు జీవితాల్లో,వెలుగును నింపిన పుణ్య దంపతులు అని మహేష్ తల్లిదండ్రులని కొనియాడారు. ఈ భూ ప్రపంచంలో 85 లక్షల జీవరాసులు ఉన్నాయని, అన్ని జీవరాసుల్లోకెల్లా అతి ముఖ్యమైన జన్మ మానవ జన్మని, మానవ జన్మ సుకృతం కావాలంటే బ్రతికినన్నాళ్లు మనకు ఉన్నంతలో సమాజానికి మన శక్తి కొద్ది ఏదో ఒక సహాయం చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని వారు తెలిపారు.అలాగే చిరంజీవి మహేష్ అవయవదానానికి సహకరిచిన కుటుంబ సభ్యులు, మరియు బంధువులు అయిన రాంపూడి చంద్రశేఖర్, మల్లి బోయిన లింగయ్య, ను అవధానం చేసిన చిరంజీవి మహేష్ వార్త వెలుగులోకి తెచ్చినందుకుపాలేరునియోజకవర్గం తెలంగాణ బీసీ సంఘం ఇంచార్జ్ ఖమ్మం జిల్లా జర్నలిస్ట్ పోశం నాగార్జున ను ప్రశంసించి శాలువాతో సత్కరించిన డా,, సందీప్ అలాగే మీ చేగోమ్మ గ్రామానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మహేష్ తల్లి తండ్రులతో పాటు కాంటినెంటల్ హాస్పిటల్ సందీప్ ఏ జి యం, ట్రాన్సురెంట్ సర్వీసెస్, కిరణ్ కుమార్ హెల్త్ ఫెసిలిటేటర్, జూనియర్ పి ఆర్ ఓ శివప్రసాద్, జీవన్ దాన్,స్టాలిన్ బీడీ,స్టాఫ్ సందీప్, కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ది ప్రజా ప్రభుత్వం కాదు.. "ధరఖాస్తుల ప్రభుత్వం"

**-బీజేపీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి: పడిగల మధుసూదన్ రావు**



**పెనుబల్లి, జనవరి 27, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దోపిడి జరుగుతుంది అని, అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు ఇళ్ళు మంజూరు చేసుకుంటున్నారు అని, రైతు భరోసా వర్షాకాలం, యాసంగి రెండు కలిసి 12000/- ఎకరాకు ఇప్పటి వరకు ఇవ్వలేదు అని, భూమి లేని పేదవారికి 12000/- 2023,2024 సంవత్సరాలలో ఉపాధి హామీలో కనీసం 20 రోజులు హాజరు ఉంటే ఇస్తామని షరతుతో నిరుపేదలకు ఆ పథకం అందకుండా చేస్తున్నారని, ప్రతీ మహిళకు 2500/- అని ఎకనామం పెట్టారు అని, 3 గ్యాస్ బండలు సంగతి మరిచిపోయారని, ఇది ప్రజా ప్రభుత్వం కాదని, దరఖాస్తుల ప్రభుత్వం అని, తక్షణమే ఈ పథకాలు అన్నీ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బొర్రా నరసింహారావు తో పాటు ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు పేర్ల మహేష్, జిల్లా కమిటీ మెంబర్ ఒరుగంటి రాము, భవానీ శంకర్, వెంకట స్వామి, వెంకటేశ్వరరావు, నాగరాజు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న పెనుబల్లి ఎమ్మార్వో గంటా ప్రతాప్





**పెనుబల్లి, జనవరి 28, (ప్రజాజ్యోతి) :**

పెనుబల్లి మండలం తహశీల్దార్ గంట ప్రతాప్ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం ఖమ్మం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఐ.ఎ.ఎస్ చేతుల మీదుగ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మండలం లోని అన్ని విభాగాల ఉద్యోగులు తాసిల్దార్ గంటా ప్రతాప్ ను అభినందనలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితోపాటు మండల ప్రజలు, వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన

**- కాంగ్రెస్ నాయకులు భూక్యా. సురేష్ నాయక్**



**పాలేరు జనవరి27 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గ లో ఖమ్మం రూరల్ మండలం ,కొండాపురంగ్రామపంచాయతీ, సీతారాంపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ధార.రమేష్ గత కొన్ని నెలలుగా రెండు కిడ్నీలు ఫెయిల్ అయిన కారణంగా అతనికి వారానికి మూడు రోజులు డయాలసిస్ చేయాలని డాక్టర్లు సూచించారు.ఒక్క సారి డయాలసిస్ చేయించుకోడానికి వెయిల్లో ఖర్చులు అవుతున్నాయి.నిరుపేద కుటుంబంలో జన్మించిన రమేష్ కి దాతల సహాయం తో కొన్ని సార్లు డయాలసిస్ చేయించుకోవడం జరిగింది.మరల హాస్పిటల్ కి వెళ్లి డయాలసిస్ చేయించుకునే స్తోమత లేక ఆర్థిక సహాయం కోసం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నీ ఆశ్రయించగా తక్షణమే స్పందించి తన వంతు సహాయంగా పది వేల(10000/-) రూపాయలు రమేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి అందజేశారు.రమేష్ కుటుంబ సభ్యులు సురేష్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగండ్ల.శ్రీనివాస్ రావు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు.ప్రద్యుమ్న చారి,రూరల్ మండల నాయకులుదండ్యాల. వెంకటేశ్వర్లు, దాసరి.వీరభద్రమ్, కళ్లెం శేష్ రెడ్డి, కొక్కు రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఊదర.మహేష్, జమ్మి.వీరబాబు, కోర్నె.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష సాధన కోసం కష్టపడాలి

**-సంకల్పబలంతో లక్ష్యాన్ని సాధించవచ్చు.**

**-అవకాశాలను విజయాలుగా మార్చుకోవాలి.ప్రిన్సిపాల్ రామారావు.**

**కారేపల్లి, జనవరి 27, ప్రజా జ్యోతి:**

విద్యార్థులు ఉన్నత స్థానం పొందాలంటే ఎంచుకున్న లక్ష్యాన్ని సాధిస్తే భవిష్యత్తు మారిపోతుందని రాష్ట్ర ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు ఖమ్మం నయా బజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె ఎస్ రామారావు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని తెలుపుతూ ఇక్కడ ఇంటర్ చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో పనిచేస్తున్నారన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ కృషి పట్టుదల అలవర్చుకొని తమ ప్రతిభను విద్యపై దృష్టి సాధిస్తే ఉన్నత స్థానం పొందుతారన్నారు. జీవితంలో నలుగురు అనుకునే విధంగా పేరు సంపాదించుకోవాలని చిరస్థాయిగా నిలిచిపోయేలా ప్రవర్తన ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ ప్రాంత విద్యార్థుల ప్రయోజనాన్ని ఆశించి లక్షలాది రూపాయలు విలువ చేసే భూమిని దానంగా ఇవ్వడంతో పాటు దాతల సహకారంతో కళాశాల నిర్మాణం చేసుకుందన్నారు. ఇంటర్ విద్య విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. కళాశాల నూతన భవనాల కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోరి పెద్దలు చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫిదా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దాతలు, ముఖ్య అతిథికి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి ఓ, ఎమ్. రవీంద్ర ప్రసాద్, మొరిశెట్టి శంకర్ నారాయణ, నేదునూరి నరేష్, సురేష్ బాబు, మంజుల దంపతులు, కొండపల్లి శేష ప్రసాద్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ దేవులపల్లి శివరామయ్య శాస్త్రి పార్థివ దేహన్ని నివాళులర్పించిన స్థానిక మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్

**పాలేరు జనవరి 27 ప్రజా జ్యోతి**



కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, డాక్టర్. బాబురావు ,బ్రహ్మశ్రీ దేవులపల్లి శివరామయ్య (పెద్ద అయ్యగారు) నిన్న స్వర్గస్తులైన విషయాన్ని తెలుసుకొని నేడు వారి స్వగృహంలో పార్థివ దేహనికి నివాళులర్పించారు. వారికి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థించారు.వారి కుమారులైన దేవులపల్లి శేషగిరిరావు రమణ గార్లని పరామర్శించి వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు.

# కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్ ని కలిసిన యూత్ నాయకులు

**-బహిరంగ సభ విజయవంతానికి 10వేలు అందజేత..**

**తల్లాడ, జనవరి 27 (ప్రజా జ్యోతి న్యూస్):**





తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నారపోగు వెంకట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాగంటి శ్రీనివాస్ యూత్, ఆర్యవైశ్య సంఘ నాయకులు చిత్తలూరి రమేష్, చిట్ల నాగేశ్వరావు నారపోగు వెంకట్ కి శాలువా కప్పి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వరికరణ చట్టబద్ధతకై ఫిబ్రవరి 7వ తారీకు జరిగే వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి విచ్చేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన తన వంతు సహాయంగా కార్యక్రమానికి వెళ్ళుటకై వెంటనే పదివేల రూపాయలు సహకారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ న్యాయమైందని వర్గీకరణ కృషి చేస్తున్న మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మేడి నాగేశ్వరరావు,మాగంటి జెవిరి, మహేష్, మాగంటి రవి, మేడి నరేష్, మేడి వెంకటి, జయరాజు, వీరబాబు, వేణు, శివ, గోవర్ధన్, మనోహర్, రాజా, వేణు, నాగేశ్వరావు, నవీన్, గణేష్, సురేష్, వెంకీ, బలరాం, సమ్మి, నర్సింహారావు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

**-లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం బంజర**

**పెనుబల్లి, జనవరి 28, (ప్రజాజ్యోతి):**




పెనుబల మండలం వియం బంజర గ్రామానికి చెందిన పరిమి రాఘవకుమార్ అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మరణించగా వారి కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం బంజర వారు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి నేత్రాలను సేకరించి ఖమ్మం నేత్రనిధి కి పంపడం జరిగింది. ఇది లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం బంజర కార్యక్రమాలలో 79 వ కార్యక్రమం అని క్లబ్ అధ్యక్షులు లయన్ శ్రీధరాల సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ లయన్ యస్ కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు మరియు క్లబ్ బాధ్యులు లయన్ నాళ్ళ జయరాం, లయన్ పెరుమాళ్ళ రామారావు, లయన్ బజ్జూరి నాగేశ్వరరావు, లయన్ యస్ అనంత్, లయన్ సుంకర సత్యనారాయణ, లయన్ శీలం మాధవరెడ్డి, లయన్ అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, లయన్ వనమా సత్యప్రసాద్, లయన్ మిట్టపల్లి సత్యనారాయణ, లయన్ మిట్టపల్లి నరేందర్, టెక్నీషియన్ నాగేశ్వరరావు మరియు పరిమి రాఘవకుమార్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

